# ఇండియా ఎండలు

*Kameswari Bhammidipati*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

ఎండలు ఎండలు
మండే ఎండలు
మోడు వారిన
తరులతలు
బీడు వారిన భూమి
తడియారిన గొంతుల
తేమలేని తటాక
జలశయాలు

కడివెడు నీటికై
క్రోసెడు దూరం
పరుగులు
నీలాటి రేవులదరి
కలహాల కోలాహలం

గాడ్పులు,  గాడ్పులు
వడ్గాడ్పులు
వసివాడిన ప్రకృతిని
మలమల మాడ్చేగాడ్పులు
అడుగులు బయటపెట్టు
అదురుపుట్టు
నీడపట్టున

చేదదీర ఇచ్చపుట్టు

కూలివారి కూలికి
కూటికి కరవు
కణకణలాడే ఎండల
కాలే బాటల
కాలినడక పయనాలకు పెరపు
కార్లలో ఏ.సీ.వాహనాలలో
కలవారి పయనాలు
కలిగిన వారింట
కూల్డ్రింకులు
ఏ.సీ లు ఐస్క్రీములు
ఫ్రిడ్జి నీటి చల్లదనాలు
కడుపేదల
గూడుల
కడవనీటి చల్లదనాలు
గంజిమెతుకులే గగనం
విసిని కర్రలే వైభోగం

వడగాడ్పుల
హెూరులో
బడబానల హేలలో
బడుగుజీవులెన్నో బలి
గూడులెన్నో మసినుసి
చలివేంద్రాలు
చప్పబడిపోయి
కొబ్బరి నీరు
కూల్డ్రింకులు
ఐస్క్రీములు
ఏ.సీలగిరాకి పెరుగు
ఎండలు ఎండలు
ఇండియా ఎండలు

Post your comments on this article